www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450

# నగరనిజం

అక్షరనిజం నగరనిజం | తెలుగు దిన పత్రిక | www.nagaranijam.com

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 240 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 19 బుధవారం, నవంబర్ 2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 240 | Rangareddy | Editor : Yela.Purushotham | 19 Wednesday ,November 2025 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్ కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలను నిరోధించాలి






- విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి
- అధికారులకు జిల్లా రెవెన్యూ అధికారి సంగీత ఆదేశాలు

ఇబ్రహీంపట్నం, నవంబర్ 18 ( నగరనిజం ) : మత్తుపదార్థాలు, మాదక ద్రవ్యాల నిరోధానికి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి సంగీత సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో నషా ముక్త్ భారత్ అభియాన్ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి సంగీత మిషన్ పరివర్తన సామూహిక ప్రతిజ్ఞ " నేను మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని" ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ... మాదక ద్రవ్యాలు సేవిస్తే కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు సామాజిక మాధ్యమాలతో పాటు అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. మత్తుపదార్థాల వాడకం అనేది సమాజానికి పట్టిన చీడపురుగు వంటిదని, డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రభుత్వం, పోలీసుశాఖ, యువత మరియు సమాజంలోని అన్ని వర్గాలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వినియోగం యొక్క దుష్ప్రభావాల గురించి యువతకు పరిజ్ఞానం కల్పించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. సాధారణ ప్రజలు, విద్యార్థులు అందరూ డ్రగ్స్ రహిత సమాజం తమ బాధ్యతగా భావించాలని, తమ పరిసరాల్లో, కాలేజీల్లో, పాఠశాలల్లో మత్తు పదార్థాల వాడకం గురించి పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. తెలిసీ తెలియక మత్తు పదార్థాల బారిన పడటం వల్ల యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని, యువత యొక్క శారీరక మానసిక ఆరోగ్యాన్ని మత్తు పదార్థాలు విచ్ఛిన్నం చేస్తున్నాయని తెలిపారు. డ్రగ్స్ పై చేస్తున్న పోరాటం లో యువత తమ వంతు బాధ్యత నిర్వహించాలని, డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండడంతోపాటు, తమ దృష్టికి వచ్చే నిషేధిత డ్రగ్స్ సరఫరా మరియు వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని తక్షణమే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, డిపిఓ సురేష్ మోహన్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ పద్మావతి, పిడి మెప్మా వెంకటనారాయణ, సంబంధిత అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ' మాదక ద్రవ్యాల నివారణకు కృషి చేయాలి'



**రాయికల్ నవంబర్ 18 (నగర నిజం)** జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మాదక ద్రవ్యాల నివారణ కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల నివారణకు కృషి చేయాలని అన్నారు. యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిస కావద్దని కోరారు. సీనియర్ అసిస్టెంట్ హరీష్, మున్సిపల్ మేనేజర్ వెంకటి, మెప్మా ఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన హమలి సంఘం సభ్యులు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, నవంబర్, 18,: మున్సిపాలిటీ పరిధిలోని 16 వ వార్డుకు చెందిన నర్సి అశోక్ ఆరోగ్య పరిస్థితి బాగాలేక ఈరోజు మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తోటి హమాలి సంఘం సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాపూర్ హమాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు

## కార్తికేయ మొబైల్స్ సేల్స్ అండ్ సర్వీస్ ఘనంగా ప్రారంభం



**ఎల్బీనగర్, నవంబర్ 18 (నగర నిజం):** కొత్తపేట అష్టలక్ష్మి టెంపుల్ లైన్‌లో 'కార్తికేయ మొబైల్ సేల్స్ అండ్ సర్వీస్' నూతనంగా ప్రారంభమైంది. నిర్వాహకులు మాట్లాడుతూ మావద్ద మొబైల్స్, రిపేరింగ్ సేవలు, మొబైల్ యాక్సెసరీస్ అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా ఒక వారం రోజుల పాటు 10% ప్రత్యేక తగ్గింపు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ ఆఫర్‌ను పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

## పార్టీ పరమైన రిజర్వేషన్ల వల్ల బీసీలకు నష్టం

- తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్




**హైదరాబాద్ నవంబర్ 18 (నగరనిజం న్యూస్)** బీసీ రిజర్వేషన్లు 42% చట్టబద్ధంగా కల్పించాలి కానీ పార్టీ పరంగా ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడం సమంజసం కాదని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ అన్నారు బీసీలకు కాంగ్రెస్ అధిష్టానం పై నమ్మకం పోతుంది అని హెచ్చరించారు, కామారెడ్డి డిక్లరేషన్ మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండాలన్నారు ఒకవైపు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా రిజర్వేషన్లు పెంచుతామని చెపుతుంటే రాష్ట్రంలో మాత్రం రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రాజకీయాలు చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నాం, ఇదేవిదంగా వ్యవహరిస్తే ప్రభుత్వ నికి బీసీలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు

## అర్బన్ నక్సలైట్లను నమ్మి మోసపోకండి

- మావోయిస్టులకు బండి సంజయ్ పిలుపు

**హైద్రాబాద్ (నగరనిజం )**మావోయిస్టులు అర్బన్ నక్సలైట్లను నమ్మి మోసపోవద్దని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సూచించారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా అర్బన్ నక్సలైట్లు పైరవీలు చేసుకుంటూ ఆస్తులు పోగేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. రాజన్న సిరిసిల్ల పర్యటనకు వచ్చిన ఆయన వేములవాడ ఏరియా ఆసుపత్రికి రూ. 1.5 కోట్ల విలువైన వైద్య పరికరాలను అందజేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మావోయిస్టులు అర్బన్ నక్సలైట్ల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. వారి మాటలు నమ్మి అమాయక పేదలు తుపాకీ పట్టి అడవుల్లో తిండి తిప్పలు లేక తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఘనంగా కాశ మొల్ల కృష్ణ జన్మదిన వేడుకలు



**హైద్రాబాద్ నవంబర్ 18.(నగరనిజం )** ప్రముఖ సంఘ సేవకులు కాశ మొల్ల కృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బర్కత్ పుర లోని ఆయన నివాసం లో జరిగిన వేడుకలకు మిత్రులు శ్రేయోభిలాషులు వచ్చి ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో నర్సింగ్ రావు,కేశవ్,సత్యనారాయణ, రాజు,వెంకటస్వామి,డాక్టర్.ఎం.లక్ష్మయ్య,అవినాష్ పాల్గొన్నారు.

# తెలంగాణ ఇంటర్-స్కూల్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2025: 2వ రోజు విజయవంతం







**ఎల్బీనగర్, నవంబర్ 18, (నగర నిజం):** కుంచెట్టి ఖేల్ క్షేత్ర ఆధ్వర్యంలో జరుగుతున్న తెలంగాణ ఇంటర్-స్కూల్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2025 రెండో రోజు పోటీలు ఈరోజు సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో విజయవంతంగా ముగిశాయి. యువ క్రీడాకారులు చూపిన ప్రతిభ, క్రమశిక్షణ, మరియు పోటీ స్ఫూర్తి ఈ రోజును ప్రత్యేకంగా నిలబెట్టాయి. రెండవ రోజు స్కేటింగ్ మరియు టైక్వాండో పోటీలు నిర్వహించగా, రాష్ట్రంలోని పలు పాఠశాలల నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. వేగం, నైపుణ్యం, అథ్లెటిక్ సామర్థ్యాలను ప్రదర్శించిన అథ్లెట్లు ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. డీపీఎస్ అద్భుత విజయం రెండు విభాగాల్లోనూ అద్భుత ప్రదర్శన కనబరిచిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (డిపిఎస్) ఈ రోజు మొత్తం పాయింట్లలో అగ్రస్థానాన్ని దక్కించుకుని విజేతగా నిలిచింది. నిర్వాహకుల్లో ప్రముఖులు ఈ ఛాంపియన్‌షిప్‌ను ప్రముఖ క్రీడా వ్యవస్థాపకుల సమక్షంలో నిర్వహించారు: కె. మహేశ్వర్ తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ మాజీ కోశాధికారి, కుంచెట్టి భవానీ ప్రసాద్ సీఈఓ, కుంచెట్టి ఖేల్ క్షేత్ర, వెంకటేష్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ప్రేమ్ రాజ్ అధ్యక్షుడు, తెలంగాణ సెపక్తాక్రా అసోసియేషన్, కె. ప్రియాంక సాగర్, అంతర్జాతీయ జిమ్నాస్ట్ అంతర్జాతీయ కోచ్ పోటీల సజావుగా నిర్వహణ, ఏర్పాట్లు, మరియు ప్రోత్సాహక వాతావరణంపై కోచ్‌లు, అథ్లెట్లు, తల్లిదండ్రులు ప్రశంసలు కురిపించారు. యువతలో క్రీడా జ్వాల పెరుగుతోంది "పాల్గొనే విద్యార్థుల సంఖ్య సంవత్సరానికొకసారి పెరుగుతోంది. ఇది తెలంగాణ యువతలో క్రీడల పట్ల ఉన్న అభిరుచి, పట్టుదలను చూపిస్తుంది" అని నిర్వాహకులు తెలిపారు. ఈ సంవత్సరపు ఛాంపియన్‌షిప్ "థీమ్ రైస్, ట్రైన్ అండ్ కాన్క్వర్" ను అథ్లెట్లు ప్రతిఫలిస్తూ పోటీల్లో దూకుడు చూపించారు. ఇంకా ఎన్నో ఈవెంట్‌లతో కొనసాగుతుంది రాబోయే రోజుల్లో మరిన్ని క్రీడా విభాగాలు నిర్వహించబడతాయి. తెలంగాణ అంతటినుంచి వస్తున్న ప్రతిభను ఒకే వేదికపైకి తీసుకువస్తూ, ఈ ఛాంపియన్‌షిప్ క్రీడాస్ఫూర్తి, ఐక్యత, ఉత్తమతను జయజయకారాలతో కొనసాగిస్తోంది.




# అత్యంత ఆర్థిక,అరాచక, మను వధ,సామ్రాజ్యవాద ఏజెంట్ పేదల రక్తం తాగే నరేంద్ర మోడి

- సీపీఐ ( ఎమ్ ఎల్) సీపీ పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్



**హైదరాబాద్ నవంబర్ 18 (నగరనిజం న్యూస్ ):**నిత్యం అడవి లో రక్తం ఏరు లు పారిస్తున్న కాగితపు పులి దేశ ప్రధాని మోడి ,మోదీ తాబేదార్ల,చంద్రబాబు నాయుడు,పవన్కళ్యాణ్, రేవంత్ రెడ్డి, హేమంత్ సోరేన్ , విష్ణును దేవ్ సాయి. మోహన్ చరణ్ మాజీ వివిధ రాష్ట్రాల ముఖ్య మంత్రులు అడివి బిడ్డల రక్తంతో చేతులు కడుకుంటున్నారని సీపీఐ ( ఎమ్ ఎల్) సీపీ పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ విమర్శించారు. దేశ సరి హద్దు బలగాలతో,పాటు , నక్సల్ ఏరివేత పేరుతో ప్రత్యేక పోలీసు బలగాలను దేశం మొత్తం నింపి నక్సల్స్ రహిత భారత అఖండ హిందూస్తాన్ నక్సల్స్ రహిత దేశంగా మారుస్తామని అంటున్న మోడీ& కో కు అది సాధ్యం కాదని చరిత్ర నిరూపిస్తూ ఉన్నది, దోపిడి ఉన్నంత కలము ప్రతిఘటన పోరాటాలు ఏదో రూపాన ఉంటాయని కొంత మంది నక్సల్స్ లొంగిన్నంత మాత్రాన,మరి కొంత మంది నక్సల్స్ ను పట్టుకొని చిత్ర హింసల తర్వాత వారిని కాల్చి చంపి ఎన్కౌంటర్ కతలు అల్లుతున్నారని మల్లేపల్లి ప్రభాకర్ మండి పడ్డారు , నీవు,కాల్చిన,కూల్చిన, నీ దళారీ ,పెట్టుబడి,దానస్వామ్య, భూస్వా మ్య వ్యవస్థ ను కూల్చడం శాస్త్రీయ సత్యం నీవు కాల్చినా వారే నిన్ను కూల్చడానికి పీడిత ప్రజల పక్షాన నిలబడి,తల బడుతారని అన్నారు. అడవిని,అందు లోని బిడ్డలను కాందిశీకులుగా మార్చి, అదానీ చేతిలో అడవి పెట్టుకున్న మోదీ &కో ప్రజల ఆక్రోశని చవి చూడాల్సి ఉంటుందన్నారు , నీ రాజ్యాంగం లో రాసుకున్న ప్రజల మౌలిక హక్కులైన కుడు, గూడు, విద్యా,వైద్యం, ఉపాధి, కల్పించలేని మోదీ సర్కారుకు ఆదివా సులను చంపే హక్కు నీ కూన్ ఈ ఎవ్వ రించారని ప్రశ్నించారు. బ్రాహ్మ ణీయ,మనువాద సామ్రాజ్య వాద పెట్టు బడి దార్ల సామ్రాజ్యం కూల్చివేత కోసమై కమ్యూనిస్టులు ,విప్లవకారులు,ప్రగతిశీల శక్తులు, ప్రజల విముక్తి కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు

## భవిష్యత్తులో భాగ్యనగరంగా ఫ్యూచర్ సిటీనే

### గ్లోబల్ సమ్మిట్ ప్రాంతాన్ని పరిశీలించిన మాజీ శాసనసభ్యులు కేఎల్ఆర్





**మహేశ్వరం,నవంబర్ 18 ,(నగరనిజం) :** ప్రపంచంలో ఉన్న ప్రముఖ విద్య, ఆరోగ్య సహా ఇతర సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసెంబర్ 8,9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్ ను నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కందుకూరు సమీపంలో భారత్ ఫ్యూచర్ సిటీలో పరిపాలన భవన్ నిర్మాణం సహా గ్లోబల్ సమ్మిట్ కోసం ఎంపిక చేసిన స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. భవిష్యత్తులో భాగ్యనగరంగా ఫ్యూచర్ సిటీనే కాబోతుందని మరోసారి ఆయన స్పష్టం చేశారు. అంతర్జాతీయ సంస్థలు, పెట్టుబడులను ఆకర్షించేందుకు గ్లోబల్ సమ్మిట్ ను నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. భారీ సదస్సు నిర్వాహణకు హైదరాబాద్ నగరంలో 4 ప్రాంతాలను ఎంపిక చేసినట్లు కేఎల్ఆర్ తెలిపారు. ఇప్పటికే స్కిల్ యూనివర్శిటీ, ఇతర భవనాల పనులు జరుగుతున్నాయన్నారు. పనులు జరుగుతున్న మ్యాప్ లను కేఎల్ఆర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సభవట్ కృష్ణ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొక్క జంగారెడ్డి, బుక్క పాండు రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.ద

## అయ్యప్ప భక్తుల మహా పాదయాత్ర

### 13వ రోజున అనంతపూర్ దాటి ముందుకు



**మహేశ్వరం,నవంబర్ 18 , (నగరనిజం) :** మహేశ్వరం మండల కేంద్రంలోని శబరిమల అయ్యప్ప స్వాముల సన్నిధానం నుండి 13 రోజుల క్రితం ఘనంగా ప్రారంభమైన మహా పాదయాత్ర సోమవారం అనంతపూర్ ప్రాంతాన్ని దాటి ముందుకు సాగింది. భక్తులు సంప్రదాయ దృక్పథంతో "స్వామి శరణం అయ్యప్ప" నినాదాలతో నడుస్తూ యాత్రను కొనసాగిస్తున్నారు. ప్రతిరోజూ పల్లెలు, పట్టణాలు దాటి ప్రయాణిస్తున్న భక్తులకు మార్గమధ్యంలో స్థానిక ప్రజలు నీరు, అన్నప్రసాదం, అవసరమైన సహాయాన్ని అందిస్తూ స్వాగతం పలికినట్లు తెలిపారు. యాత్రలో పాల్గొంటున్న భక్తులు శ్రమను లెక్క చేయకుండా శబరిమల ధర్మపథంలో నడవడం ఒక ఆధ్యాత్మిక అనుభూతిగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తుల బృందం కేరళ సరిహద్దు వైపు మరింత వేగంగా పాదయాత్రను కొనసాగించ నున్నట్లు సమాచారం.

# మోడీ పాలనలో వ్యవస్థలన్ని నిర్వీర్యం

- విద్యా, ఉపాధి కల్పనలో ప్రభుత్వాలు విఫలం
- మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి
- డీవైఎఫ్ఐ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం ఏర్పాటు
- ఇబ్రహీంపట్నంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు




**ఇబ్రహీంపట్నం, నవంబర్ 18 ( నగరనిజం ) :** మోడీ పాలనలో వ్యవస్థలన్నింటిని బలహీన పర్చారని మిర్యాల గూడం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి విమర్శిం చారు. మరోవైపు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దివాలా కోరు విధానాల కారణంగా నిరుద్యోగం పెరిగిందన్నారు. నిరు ద్యోగాన్ని రూపుమాపణలు విఫలం చెందాయని విమర్శిం చారు. 2026 జనవరి 18,19,20 తేదీల్లో ఇబ్రహీం పట్నంలో జరగనున్న డీవైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభల సందర్భంగా మంగళవారం ఇబ్రహీంపట్నం కేంద్రంలో ఆహ్వాన కమిటీ ఎన్నుకున్నారు. ఈ సందర్భం గా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ... విద్యా, ఉపాధి కల్పనలో ప్రభుత్వాలు విఫలం చెందాయని విమర్శించారు. స్వప్రయోజనాల కోసమే ఇతర సంఘాలు పని చేస్తున్నాయ న్నారు. డీవైఎఫ్ఐ మాత్రం దేశ సమగ్రతను కాపాడుతూ ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రజాతంత్ర ఉద్యమా ల్లో అనేకమంది యువకిశోరాలు ప్రాణత్యాగం చేశారని తెలిపారు. ప్రజాతంత్ర యువజన సమాఖ్య నాయకులపై నిర్బంధాలు, పెరుగుతున్న జైలలో మగ్గుతున్న వెనకడుగు వేయకుండా సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. కానీ పాలక పక్షాలు నిరుద్యోగాన్నీ రూపు మాపడంలో విఫలమయ్యాయన్నారు. బడ్జెట్ కేటాయింపులు లేకుండా పోయాయన్నారు. దేశ యువతను ప్రోత్సహించక పోవడం వల్లనే ఈ దేశ యువత ఇతర దేశాలకు వెళుతుందన్నారు. వారి శక్తిని ఇతర దేశాలు ఉపయోగించుకుని అభివృద్ధి సాధిస్తున్నాయని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద దేశం గా పేరుగాంచిన చైనా పారిశ్రామిక, వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధిస్తుందన్నారు. నిరుద్యోగం అనేది లేకుండా చేస్తుందని తెలిపారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారత దేశ ప్రభుత్వం ప్రయత్నం ఎందుకు చేయడం లేదని విమర్శించారు. ప్రజాస్వామ్య పాలన సాగడం లేద న్నారు. ఎన్నికల ప్రక్రియ అద్దం పడుతుదని గుర్తు చేశారు. ఇటీవల జరిగిన బీహార్ రాష్ట్ర ఎన్నికల్లో అది బట్టబయలైందన్నారు. ఓటరు జాబితాలో పేర్లు లేకుండా చేసిన ఘనత నేటిపాలక బీజేపీకే దక్కిందని విమర్శిం చారు. అడ్డదారుల్లో అధికారంలోకి వస్తున్న బీజేపీని అడ్డుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని బలహీనపరుస్తున్నారని మండిపడ్డారు. అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. విద్యా, వైద్య రంగాలు అనుభవం లేని వ్యక్తులు చేతుల్లోకి వెళు తున్నాయని మండిపడ్డారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం, ఏడాదికి ఉన్న రెండు కోట్ల ఉద్యోగాలను తొలగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరల నియంత్రణ మరిచిందని విమర్శించారు. ఈ దేశాన్ని అప్పుల కుప్పగా మార్చిందన్నారు. కోటి 85 లక్షల కోట్ల రూపాయల అప్పులు దేశ ప్రజలపై మోపిందన్నారు. దేశ సంపదనుబడా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని విమర్శించారు. కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి 1000 మంది రైతులకు ప్రాణాలు బలి తీసుకుందని మండిపడ్డారు. మోడీ పాలనలో చరిత్ర కనుమరుగవుతుందని మండిపడ్డారు. అందుకే పాలకప క్షాలకు వ్యతిరేకంగా తిరుగుబాటు మొదలైందని గుర్తు చేశారు. యువకులు రోడ్లపైకి వచ్చి తిరుగుబాటు ఉద్యమా లను ఆరంభించారని వివరించారు. అందుకు ఇటీవల ఆయా దేశాల్లో జరిగిన ఎన్నికల్లో వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు విజయం సాధిస్తున్నారని చెప్పారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ.. మితవాద ఉద్యమాలు ముందుకు వస్తున్న తరుణంలో డీవైఎఫ్ఐ యువజన సంఘం వాటిని తిప్పుకొట్టాల్సిన అవ సరం ఉందని పిలుపునిచ్చారు. మతం పేరుతో విద్యారం గాన్ని విషపూరితం చేస్తుందని మండిపడ్డారు. ప్రశ్న అనేది లేకుండా చేసే ఆలోచనగా దోపిడీ వర్గాలు ముందుకు వస్తున్నాయన్నారు. ప్రశ్నించే గొంతులను కనుమరుగు చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. అసమానతలను పెంచి పోషిస్తుందనీ మండిపడ్డారు. ఈ దేశ సంపద కొద్ది మంది చేతుల్లోకి వెళుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. యువత దానికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ప్రపంచం సంక్షోభంలోకి వెళుతుందని వివరించారు. యువత ఈ పరిణామాలపై నిరంతరం పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. పని చేయగలిగే యువతకు దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కల్పించడం లేదన్నారు. ఏడాదికి మూడు లక్షల 50 వేల మంది డిగ్రీలు సర్టిఫికెట్లు పొందుతున్నారని వారికి ఉద్యోగ, ఉపాధి కల్పించడంలోనూ ప్రభుత్వాలు విఫలమయ్యాయని మండి పడ్డారు. ఇలాంటి తరుణంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర మహాస భలు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో నిర్వహించడం శుభ పరిణామమని గుర్తు చేశారు. ప్రతి గడపను తడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న యువజన, ప్రజా వ్యతిరేక విధానాలను వివరించాల్సిన అవసరం ఉంద న్నారు. ఆ దిశగా డీవైఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, జిల్లా కార్యదర్శి పి.జగన్, అధ్యక్షుడు అనిల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పి.యాదయ్య, మాజీ డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కాడిగళ్ల భాస్కర్, కేవిపిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సామెల్, ప్రకాష్ కారత్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రామచందర్, వ్యకాస జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి.జగదీష్, మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అరుణ్ కుమార్ తదితరులున్నారు.

### డీవైఎఫ్ఐ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం ఏర్పాటు

డీవైఎఫ్ఐ ఆహ్వాన సంఘం కమిటీని ఎన్నుకున్నారు. చైర్మన్ గా ఆర్.వెంకటరావు, వైస్ చైర్మన్ గా జగదీష్, కార్యదర్శిగా ఆనగంటి వెంకటేష్, కోశాధికారిగా పి.జగన్, సలహాదారులుగా మాజీ ఎమ్మెల్యే జూలగంటి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, ప్రొఫెసర్ నాగేశ్వర్, తదితరులను ఎన్నుకున్నారు.






# తమ్మిడి కుంట వద్ద మానవ హారం





- చెరువుల పునరుద్ధరణ-పరిరక్షణకు ప్రజల ఐక్యసంకల్పం

**కుత్బుల్లాపూర్ నవంబర్ 18 (నగర నిజం ప్రతినిధి ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు హైడ్రా ఆధ్వర్యంలో చెరువుల పునరు ద్ధరణ, పరిరక్షణ కార్యక్రమాలకు కృతజ్ఞతగా శేరిలింగంపల్లి నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ నాయకత్వం లోతమ్మిడి కుంట వద్ద విద్యార్థులు, స్థానిక ప్రజలతో కలిసి మానవ హారం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పి.ఏ.సి చైర్మన్ అరెకపూడి గాంధీమరియు టి.పి.సి.సి మీడియా అండ్ కమ్యూనికేషన్స్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డిపాల్గొన్నారు. ఈ సందర్భంగా మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ మరియుయలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్, వంశీ, గోకినేపల్లి రమేష్, ప్రవీణ్, రత్నచారి, సంజయ్, నందు, కిశోర్, రాజేష్, రాము, గురువులు, రమేష్ తదితరులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.చెరువులు కాపాడుదాం – నీటిని ఆదిద్దాం, ప్రకృతిని ప్రేమిద్దాం!






# అన్ని సంక్షేమ వసతిగృహాల విద్యార్థినీ విద్యార్థుల శీతాకాలం చలి నుండి రక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంక్షేమ అధికారులను ఆదేశించారు



**మెదక్ బ్యూరో నగర నిజం, 18 నవంబర్ 2025**మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో అన్ని సంక్షేమ శాఖాధికారులతో జిల్లాలో ఉన్న సంక్షేమ హాస్టల్లో విద్యార్థిని విద్యార్థుల శీతాకాలం చలి నుండి రక్షణగా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శీతాకాలం చలి తీవ్రంగా ఉందని, ఇప్పటికే అన్ని సంక్షేమ వసతి గృహాలకు గురుకులాలకు, బెడ్ షీట్స్, కార్పెట్స్, సరఫరా చేయడం జరిగిందని, ఉన్న సౌకర్యాలతో



విద్యార్థులకు చలి నుండి రక్షణగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలలో బ్లాంకెట్స్ , అవసరమగు ప్రతిపాదనలు అందజేయాలని సంక్షేమ అధికారులను ఆదేశించారు.ద్యార్థుల నాణ్యమైన మెనూ తయారు చేసే విషయంలో%న% ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు, విద్యార్థుల నాణ్యమైన గుణాత్మక విద్య అందించే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి , సంబంధిత గురుకుల ప్రిన్సిపల్, తదితరులు పాల్గొన్నారు

# హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

- రాష్ట్రంలో 142 కు చేరిన కుల దురహంకార హత్యలు
- కులాంతర వివాహాలకు ప్రత్యేక చట్టాలు తేవాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 18 ( నగరనిజం ) :** షాద్ నగర్ లో జరిగిన కుల దూరహంకార హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఇబ్రహీంపట్నం బస్టాండు వద్ద సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ... షాద్ నగర్ లో జరిగిన కుల దూరహంకార హత్యకు కారకులతోపాటు హత్యకు సహకరించిన ఏఎస్ఐ శ్రీరాములు, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి లను చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు ఎర్ర చంద్ర శేఖర్ ప్రేమ వివాహం చేసుకున్నాడని, అతని సోదరుడు ఎర్ర రాజశేఖర్ ను కిడ్నాప్ చేసి హత్య చేసి పెట్రోల్ పోసి తగలబెట్టిన వధువు తండ్రి కావలి వెంకటేష్ పాత్రధారులు సూత్రధారులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గత నెల రోజుల క్రిందట ఎర్ర రాజశేఖర్, భవాని ప్రేమించుకుని చట్టబద్ధంగా మేజర్లు కావడంతో వివాహం చేసుకున్నారని దీనిని జీర్ణించుకోలేని వధువు తండ్రి కావలి వెంకటేష్ మొయినాబాద్ పోలీసుల సహాయంతో పోలీస్ స్టేషన్లోని ఎర్ర చంద్రశేఖర్ తండ్రిపై అన్న జగన్ పై దాడి చేసిన పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని పోలీసులు సైతం కొట్టారని అదే అలుసుగా తీసుకున్న వధువు తండ్రి కావలి వెంకటేష్ ఈ కులాంతర వివాహానికి ఎర్ర రాజశేఖర్ పూర్తిగా సహకరించాడనే ఉద్దేశంతో మాటుగాసి మాట్లాడుకుందాంరా అని పిలిచి నవాబుపేట ఏరియాలో విపరీతంగా కొట్టి సజీవ దహనం చేయటం మానవ మృగాలుగా క్రూర హత్యకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కుల దురహంకార హత్యలు 142 కు చేరుకున్నాయని పోలీసుల యొక్క నిర్లక్ష్యం పోలీసులు చట్టాన్ని ఉల్లంఘించడం వల్ల జరుగుతున్న వరుస కుల దురహంకార హత్యల్లో భాగమేనని తెలిపారు. కుల దురహంకారంతో మానవ మృగాలుగా ప్రవర్తిస్తూ నవ యువకులను బలి తీసుకుంటున్నారన్నారు. ఈ కుల దురహంకార హత్యలను రాష్ట్ర ప్రభుత్వం ఉపేక్షిస్తుందన్నారు. కులాంతర వివాహితులకు ప్రత్యేక రక్షణ చట్టం చేయడం లేదన్నారు. ఈ హత్యలో కేవలం వధువు తండ్రి ఒక్కడే కాదని ఈ హత్య వెనుక అనేకమంది ఉన్నారు. ఇలాంటి కుల దురాహంకారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా చట్టరీత్య చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికైనా పోలీసులు తమ ప్రవర్తన మార్చుకొని చట్టబద్ధంగా మేజర్లైన ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. పోలీసుల రక్షణ వైఫల్యం కారణంగా జరుగుతున్న హత్యలను నివారించాలని చెప్పారు. మేజర్ అయిన ప్రతి యువతి, యువకులు తమ జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకుని స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిందన్నారు. దానిని ఎలా ఉల్లంఘిస్తారని చెప్పారు. బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలన్నారు. మరణించిన రాజశేఖర్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆమె కుటుంబానికి రూ.50 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియో చెల్లించాలని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కిడ్నాప్ కేసు మాత్రమే కాకుండా హత్యానేరంతో పాటు ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు . కుల దురహంకార హత్యలు జరిగినప్పుడు ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు ఏమాత్రం స్పందించకపోవడం వల్ల ఈ హత్యలు పెట్రేగిపోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్, జగదీష్, కందుకూరి జగన్, రామచందర్, జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య, బుగ్గరాములు, అంజయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్, వీరేష్, సత్యనారాయణ, రమేష్, చందు నాయక్, ప్రభాకర్, యాదగిరి, రాజు, మహిళా సంఘం నాయకురాలు విజయమ్మ, ఇందిరా, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై మంత్రివర్గ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం

- బీసీ పొలిటికల్ ఫ్రంట్



**హైదరాబాద్(మొయినాబాద్) 18 నవంబర్ , (నగర నిజం):** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న రిజర్వేషన్ల నిర్ణయాన్ని బీసీ సమాజం కించపరిచే చర్యగా అభివర్ణిస్తూ, ప్రభుత్వం వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. మంగళవారం చిక్కడపల్లిలోని ఫ్రంట్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, యెలికట్టే విజయకుమార్ గౌడ్, అంబాల నారాయణ గౌడ్‌లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 42% రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించడం బీసీ హక్కులను అణగదొక్కే చర్య అని అన్నారు. 15వ ఫైనాన్స్ కమిషన్ నిధుల కోసం మాత్రమే ఎన్నికలు నిర్వహిస్తున్నట్లుగా మంత్రి చేసిన వ్యాఖ్యలు అసంబద్ధమని, ఇది బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే అని మండిపడ్డారు. రెండేళ్లలో బీసీలకు సబ్ప్లాన్ ద్వారా రావాల్సిన 40 వేల కోట్లు ఇప్పటికీ విడుదల చేయకపోవడం ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని బయటపెడుతోందని వారు విమర్శించారు. "ప్రత్యక్షంగా 42% రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి, ఉత్తుత్త జీవోలు ఇచ్చి బీసీలను మోసం చేస్తున్నారు" అని ఆరోపించారు. పార్టీ గుర్తు లేకుండా గ్రామపంచాయతీ ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించిన నేతలు కోర్టు ఆదేశం మేరకు బీసీలకు ఉన్న 18% చట్టబద్ధ రిజర్వేషన్‌ను పక్కన బెట్టి, పార్టీ ఆధారితంగా 42% రిజర్వేషన్ ఇస్తామని చెప్పడం ప్రజాస్వామ్య ప్రక్రియను అవమానించడం అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన బీసీ ప్రజా ప్రతినిధులంతా వెంటనే రాజీనామా చేసి బయటకు రావాల్సిందిగా బీసీ పొలిటికల్ ఫ్రంట్ పిలుపునిచ్చింది. అలాగే, డిసెంబర్ 1 నుంచి 9 వరకు జరుగనున్న ప్రభుత్వ ప్రజాపాలన వారోత్సవాలను అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించింది. బీసీలకు చట్టబద్ధ రిజర్వేషన్ కల్పించేందుకు పార్లమెంట్లో చట్టం చేయించే దిశగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురాలేకపోతే, కాంగ్రెస్ కు బీహార్‌లో ఎదురైన విధ్వంసకర పరిస్థితి తెలంగాణలో కూడా తప్పదని స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో బైరు శేఖర్ గంగపుత్ర, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# అడ్వకేట్‌గా ప్రమాణం చేసిన బంగారు శశి కుమార్ కి అభినందనల వెల్లువ



**హైదరాబాద్, నవంబర్ 18, (నగర నిజం):** ప్రముఖ ఉస్మానియా యూనివర్సిటీలో "లా"చదువు పూర్తి చేసి, తెలంగాణ బార్ అసోసియేషన్ లో అద్వకేట్‌గా అధికారికంగా ప్రమాణం చేసిన శుభసందర్భంగా బంగారు శశి కుమార్‌ను పలువురు అభినందించారు. న్యాయ రంగంలో అడుగుపెట్టిన శశి కుమార్‌ను కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానిక నాయకులు, యువ కార్యకర్తలు ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజానికి సేవ చేసే దిశగా నిబద్ధతతో పనిచేయాలని పలువురు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శశి కుమార్ మాట్లాడుతూ "న్యాయరంగం బాధ్యతతో కూడిన వృత్తి. ప్రజలకు న్యాయం అందించడమే నా ప్రధాన లక్ష్యం. అందరూ నాపై చూపిన ప్రేమ, ఆశీర్వాదాలకు కృతజ్ఞత లు" అని అన్నారు. బీజేపీ నాయకులు మాట్లాడుతూ శశి కుమార్ నైతిక విలువలతో సమాజానికి సేవ చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. "లా" పట్టా ప్రమాణోత్సవం సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు యువకులు, నాయకులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

# అయ్యప్ప స్వాములకు అల్పాహారం ఏర్పాటు చేసిన కొత్తపల్లి మమత నరేష్ గౌడ్



**షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 18 నగర నిజం** కొత్తూరు మున్సిపాలిటీలోని రైల్వే స్టేషన్ రోడ్ లో కొత్తపల్లి మమత నరేష్ గౌడ్, ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అల్పారం అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేసి, నైవేద్యం సమర్పించిన తర్వాత స్వాములకు అల్పాహారం, పండ్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు ఎర్రవేల్లి నాగరాజ్ చారి, దాసరి నరసింహ, జేవాజీ వంశీ గౌడ్, మరియు రిపోర్టర్ మధుసూదన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి





- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్
- విజయవంతంగా ముగిసిన మధ్యాహ్న కార్మికుల మహాసభలు

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 18 ( నగరనిజం ) :** మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను రాలరాస్తూ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దయ్యే వరకు పోరాడుతామని తెలిపారు. లేబర్ కోడ్ లకు రాష్ట్రంలోని బీఆర్ఎస్, కాంగ్రెస్, కేంద్రంలోని బీజేపీకి మద్దతుగా నిలిచాయని, యాజమాన్యాలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని అన్నారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర 4వ మహాసభలు మంగళవారం విజయవంతంగా ముగిసాయి. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొంతమంది పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తల కోసం పని చేస్తున్నాయని విమర్శించారు. సుప్రీంకోర్టు చెప్పిన విధంగా సమాన పనికి సమాన వేతం, కనీస వేతనం అమలు చేయకుండా బీజేపీ కుట్ర పూరితమైన చర్యలకు పాల్పడుతున్నదని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం వస్తే కార్మికులకు కనీస వేతనం అమలు అవుతుందని ఆశపడి కాంగ్రెసు అధికారంలోకి తెస్తే కొత్త సీసాలో పాత సారాయి పోసిన చందంగా ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దాసోహం చేస్తూ కార్మిక చట్టాలను రద్దు చేస్తోందన్నారు. మధ్యాహ్న భోజనం కార్మికుల పోరాటం అంటే సామాజిక న్యాయ పోరాటమే అని అన్నారు. సీఐటీయూ పోరాటాల ఫలితంగానే వేతనాలు పెరిగాయని అన్నారు. తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల పర్మినెంట్ ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీలు ఇచ్చిన పదివేల వేతనం అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రెండు లక్షలు ఇవ్వాలని, ప్రమాద బీమా రూ.10 లక్షలు ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, జిల్లా అధ్యక్షులు రుద్రకుమార్, జిల్లా కోశాధికారి కవిత, జిల్లా ఉపాధ్యక్షులు పెంటయ్య, వీరయ్య, అల్లి దేవేందర్, కిషన్, జగదీష్, జిల్లా సహాయ కార్యదర్శి, చింతపట్ల ఎల్లేశ, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ, చందు, జగన్, తదితరులు పాల్గొన్నారు.

## 39 మందితో రాష్ట్ర కమిటీ, 29 మందితో ఆఫీస్ బేరర్స్ కమిటీ ఎన్నిక

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలిగా స్వప్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏస్వీ రమ, ఉపాధ్యక్షురాలుగా ఉన్నికృష్ణ, కోశాధికార బాలలక్ష్మి, 15 ఆఫీస్ బేరర్స్, 39 మందితో రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు.

# "నశా ముక్త్ భారత్"కు బాలానగర్‌లో ఘన ప్రమాణం



- డ్రగ్స్ లేని సమాజ స్థాపనకు ప్రతిజ్ఞ -యువతతో మాదకద్రవ్యాల వ్యతిరేక ఉద్యమం బలోపేతం

**కుత్బుల్లాపూర్ నవంబర్ 18( నగర నిజం ప్రతినిధి ):**"నశా ముక్త్ భారత్ అభియాన్" 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో ఘనమైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దేశ వ్యాప్తంగా యువతలో మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కల్పించడం, వారి భవిష్యత్తును రక్షించడం లక్ష్యంగా ఈ ఉద్యమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా బాలానగర్ నర్సాపూర్ క్రాస్ రోడ్స్ వద్ద, డీసీపీ సురేష్ కుమార్, ఐపీఎస్ పర్యవేక్షణలో "నశా ముక్త్ భారత్" ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ సురేష్ కుమార్ మాట్లాడుతూ "మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకం. యువత, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, సమాజం మొత్తం కలిసి కృషి చేస్తేనే 'డ్రగ్–ఫ్రీ భారత్' సాధ్యమవుతుంది. అవగాహనతో పాటు కఠిన చర్యలు తీసుకోవడం, ప్రజల భాగస్వామ్యం అవసరం," అని పేర్కొన్నారు. అదేవిధంగా బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ 2026 నాటికి తెలంగాణను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యం. పోలీసులు ప్రచారాలు, పునరావాస చర్యలు, శిక్షణ కార్యక్రమాలు ద్వారా సమాజాన్ని చైతన్యపరచడానికి కట్టుబడి ఉన్నారు," అని వివరించారు. ఈ కార్యక్రమంలో బ్రైట్ కాన్సెప్ట్ హై స్కూల్, శ్రీ సాయి విద్యానికేతన్, బ్రైట్ స్కాలర్స్, సీఐటీడీ, నైపర్ విద్యార్థులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని డ్రగ్స్ రహిత తెలం గాణ నిర్మాణానికి ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా బాలానగర్ ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్, జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం, బాలానగర్ ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్య, తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# గురుకుల్ పాఠశాలను ప్రశంసించిన హైడ్రాకమిషనర్ రంగనాథ్

- విద్యార్థులను బాధ్యత యుత పౌరులుగా తీర్చిదిద్దడం ఆదర్శం.



**మొయినాబాద్,18 నవంబర్ (నగర నిజం):** విద్యార్థులను బాధ్యత ఇతంగా ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చేస్తున్న స్వామినారాయణ్ గురుకుల్ సమస్త ఎంతో ఆదర్శంగా ఉందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు.శ్రీ స్వామినారాయణ్ గురుకుల్ హైదరాబాద్ ఆర్గనైజర్ అయిన సాధు శుక్వల్లభ్‌దాస్ హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఆస్సెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ హైడ్రాకమిషనర్ శ్రీ ఎ.వి. రంగనాథ్, ఐ.పి.ఎస్. ని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్వల్లభస్వామిజీ వైదిక మంత్రాలు మరియు స్వస్తివాచనం పఠిస్తూ కమిషనర్‌కు ఆశీస్సులు అందించడంతో సమావేశం ప్రారంభమైంది. అంకితభావం మరియు నాయకత్వంపై తమ అమూల్యమైన మాటలతో అధ్యాపకులను ప్రేరేపించడానికి త్వరలో గురుకుల క్యాంపస్‌ను సందర్శించాల్సిందిగా స్వామిజీ కమిషనర్‌ను అభ్యర్థించారు. కమిషనర్ రంగనాథ్ ఈ అభ్యర్థనను సంతోషంగా అంగీకరించి, సంస్థను తప్పకుండా సందర్శిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ తమ హృదయపూర్వక కృతజ్ఞతను వ్యక్తం చేస్తూ, శ్రీ స్వామినారాయణ్ గురుకుల్ పూర్వ విద్యార్థి అయిన తన కుమారుడు కౌశిక్, ఒక ఆదర్శప్రాయమైన మానవుడిగా, దేశానికి బాధ్యతాయుతమైన పౌరుడిగా ఎదిగాడని, ఇది గురుకుల్ యొక్క వ్యక్తిత్వ వికాసంలో విజయాన్ని స్పష్టంగా చాటిచెప్తోందని తెలిపారు. శ్రీ స్వామినారాయణ్ గురుకుల్ ట్రస్ట్ 77 సంవత్సరాల చరిత్ర కలిగిన లాభాపేక్ష లేని సంస్థ. ఇది విద్యా నైపుణ్యానికి, దేశ వారసత్వం, సంస్కృతి మరియు విలువలను పెంపొందించడానికి అంకితం చేయబడింది. ప్రస్తుతం ఈ సంస్థ ప్రపంచవ్యాప్తంగా 65౦ క్యాంపస్‌లలో 1,25,000 మందికి పైగా విద్యార్థులకు సేవలు అందిస్తోంది దీంతో సుఖ వల్లపు స్వామీజీ హైడ్రా కమిషనర్ రంగనాథ్ మర్యాదపూర్వకంగా తమను ఆదరించి అభిమానించినందుకు ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు.


## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం

- కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో




కూకట్పల్లి నియోజకవర్గంలోని దీన్ బంద్ కాలనీ, ఎన్టీఆర్ స్టాట్యూ, బాలనగర్ డివిజన్‌కు చెందిన ప్రజా తీర్పు నాగమణి గారి మామయ్య డి. రాధాకృష్ణ రామచంద్రయ్య)కు రూ.30,000/- ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరైంది. కూకట్పల్లి టీపీసీసీ ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ మరియు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసి, రూ.30,000/- మంజూరు చేయబడింది.మంగళవారం రోజున కూకట్పల్లి నియోజకవర్గంలోని హేమ దుర్గ భవన్‌లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బండి రమేష్ చేతుల మీదుగా చెక్కు అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము సంతోష్, తోటరాజు, ప్రకాష్ ముదిరాజ్, గోపాల్ చౌదరి, శివ చౌదరి, రవినాయక్, కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బండి రమేష్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.




# చెరువుల పునరుద్ధరణకు శేరిలింగంపల్లి ప్రజల మానవహారం






**కుత్బుల్లాపూర్ నవంబర్ 18 (నగర నిజం ప్రతినిధి ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు హైడ్రా సంయుక్తంగా చేపట్టిన చెరువుల పునరుద్ధరణ-పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా ఒక విశిష్టమైన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తమ్మిడి కుంట వద్ద సుమారు 7,000 మంది విద్యార్థులు, స్థానిక ప్రజలతో కలిసి మానవ హారం ఏర్పాటు చేసి, చెరువుల సంరక్షణకు తమ మద్దతు తెలియజేశారు. కార్యక్రమానికి శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరెకపూడి గాంధీ, మీడియా చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, స్థానిక నాయకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.పర్యావరణ పరిరక్షణ, చెరువుల సంరక్షణలో భాగంగా ఈ కార్యక్రమం ఒక మానవ ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. నీరు -జీవం, చెరువులు - ప్రాణాధారం! అని యలమంచి ఉదయ్ కిరణ్ అన్నారు.





# తిన్నంత టిఫిన్ ప్లేట్ ఘన ప్రారంభం ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం





**ఎల్‌బీనగర్, నవంబర్ 18 (నగర నిజం):** సరూర్‌నగర్ చెరువుకట్ట సమీపంలోని మధుర ఫుడ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "తిన్నంత టిఫిన్ ప్లేట్ హెూటల్" ను మంగళవారం ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూటల్ నిర్వాహకులు కాజా రాజేశ్వర్ మాట్లాడుతూ, "మా హెూటల్ ప్రత్యేకతగా 50, 70, 100 రూపాయలతో తిన్నంత టిఫిన్ అందుబాటులో ఉంచుతున్నాం. పరిశుభ్రత, నాణ్యమైన రుచికరమైన అల్పాహారం మా ప్రధాన లక్ష్యం," అని తెలిపారు. కార్యక్రమంలో గడ్డిఅన్నారం మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, చైతన్యపురి డివిజన్ బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ రవి ముదిరాజ్, సాయినాథ్ రాజ్, రమణారెడ్డి, సమ్ము, విక్కీ రామకృష్ణ, జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మన్నె వెంకటేష్

**గజ్వేల్ ప్రజ్ఞాపూర్, నవంబర్, 18,:** మున్సిపాలిటీ పరిధిలోని 16 వ వార్డుకు చెందిన నర్సి అశోక్ ఆరోగ్య పరిస్థితి బాగాలేక ఈరోజు మృతి చెందడం జరిగింది. అతనికి భార్య ముగ్గురు కుమార్తెలు ఉన్నారు భవ్య శ్రీ, జాను శ్రీ, దివ్య శ్రీ, వీరికి ఎటువంటి ఆస్తులు లేకపోవడం వలన వారి కుటుంబం చాలా ఆర్థిక ఇబ్బందులతో ఉండటం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మన్నె వెంకటేష్ అతని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి, 10000 రూపాయలు ఆర్థిక సాయం అందజే శారు .ఈ కార్యక్రమంలో 16వ వార్డు



బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు డాకని బిక్షపతి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మెతుకు సాయి బాబా, ఈదొల్ల యాదగిరి, మెతుకు కరుణాకర్, మెతుకు ఉప్పలయ్య, ఎండి యూనుస్, డాకని నర్సింగరావు, గుండ్ర మధు కుమార్, స్వామి, ఐలయ్య, వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# 72వ అఖిలభారత సహకార వారోత్సవాలు

**గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , నవంబర్, 18,(నగర నిజం):** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ చేనేత సహకార సంఘంలో 72 వ. అఖిలభారత సహకార వారోత్సవాల సందర్భముగా సిద్దిపేట్ జిల్లా సహకార సంఘం అధికారుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి సి ఓ. వరలక్ష్మి , ఏ ఆర్ శ్రీనివాస్ రెడ్డి, ఏ డి ఓ అంజయ్య,డిసిసిబి బ్యాంక్ మేనేజర్ ,గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ ,నూతనంగా ఎన్నుకోబడ్డ పద్మశాలి సంఘం అధ్యక్షుడు బోల్లి బోత్తుల దేవదాసు,




వారి పాలకవర్గం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పద్మశాలి యువజన అధ్యక్షుడు తలకొక్కుల ప్రేమ్ కుమార్, సహాయ కార్యదర్శి శ్రీనివాస్ ,జిల్లా నాయకులు ఆడెపు బాలచంద్రం, గజ్వేల్ పద్మశాలి సంగం.కుల బాంధవులు పాల్గొనడం జరిగింది.

# ఘనం గా అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ (భిక్ష) ప్రారంభించిన శ్రీ గిరీష్ సతీషన్ నాయర్

**షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 18 నగర నిజం** షాద్ నగర్ పట్టణంలోని శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో శ్రీ గిరీష్ సతీషన్ నాయర్ ఆధ్వర్యంలో.. అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ (భిక్ష) కార్యక్రమం ఈరోజు ఘనంగా జరిగింది. తొలి అన్న ప్రసాద వితరణ దాతగా వీరన్నపేట వాస్తవ్యుల గిరమోని జ్యోతి సుదర్శన్ దంపతుల చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం లో బాతుక లక్ష్మయ్య స్వామి, హరి జీవన్ స్వామి, శేఖర్ గౌడ్ స్వామి, బంటారం సుదర్శన్ గౌడ్



స్వామి, నిరంజన్ స్వామి,అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు, కార్యదర్శి రేటికల్ నందీశ్వర్ స్వామి,కోశాధికారి దాస కృష్ణయ్య, మల్చలం మురళి, శ్రీనాథ్ స్వామి, ఈనాడు రాజేష్, శివ, యుగంధర్, టాప్సన్ వెంకటేష్, శివ మారుతీ గుడి సన్నిధానం స్వాములు ఆర్ ఎన్ రాజు స్వామి, వెంకటేష్ స్వామి,రాజేష్ స్వామి, రవి గౌడ్ స్వామి,రాజేంద్ర ప్రసాద్ స్వామి,పవన్ స్వామి,శరత్ స్వామి,గోలేపు రాఘవేందర్, రాకేష్,పాల్గొన్నారు.ముఖ్య సేవకులుగా గాంధీ నగర్ కాలనీకి చెందిన కోటిలింగం స్వామి, ఆర్కే రమేశ్, మిర్యానం ప్రదీప్,శ్రీకాంత్,శ్రీ చరణ్,సాయి రేవంత్, నవీన్,జ్ఞానేశ్వర్,మరియు భక్తులు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కమ్మరి శ్రీను



**గజ్వేల్ ప్రజ్ఞాపూర్, నవంబర్, 18,:** మున్సిపాలిటీ పరిధిలోని 16 వ వార్డుకు చెందిన నర్సి అశోక్ ఆరోగ్య పరిస్థితి బాగాలేక ఈరోజు మృతి చెందడం జరిగింది. అతనికి ముగ్గురు కుమార్తెలు భవ్య శ్రీ, జాను శ్రీ, దివ్య శ్రీ, వీరికి ఎటువంటి ఆస్తులు లేకపోవడం వలన వారి కుటుంబం చాలా ఆర్థిక ఇబ్బందులతో ఉండటం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కమ్మరి శ్రీను అందుబాటులో లేకపోవడం వలన వారి స్నేహితులు అతని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి, 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజే శారు .ఈ కార్యక్రమంలో గజ్వేల్ బిజెపి పార్టీ నాయకులు సందీప్, బారు అరవింద్, వడ్డేపల్లి ప్రసాద్, తలారి రాజు, ఎల్ల బాబు, కుమ్మరి నవీన్, తదితరులు పాల్గొన్నారు

# శివపార్వతుల దివ్య కల్యాణ మహెూత్సవం




**కుత్బుల్లాపూర్ నవంబర్ 18 (నగర నిజం ప్రతినిధి ):** కార్తీక మాసం పుణ్య సందర్భంగా కూకట్పల్లి లోని శ్రీ బాలాత్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయం (పాత శివాలయం) లో శివపార్వతుల కల్యాణ మహెూత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ దివ్య వేడుకలో టీపీసీసీ ఉపాధ్య క్షులు, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొని స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు తిండి వితరణ చేశారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడింది. శివపార్వతుల కల్యాణ దర్శనానికి భక్తులు తాండవంగా తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, ప్రకాష్ ముదిరాజ్, తూము సంతోష్, తోటరాజు, కుమార్ యాదవ్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE